
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 43.2 ; కనిష్ఠం 31.6
కామారెడ్డి జిల్లా వార్తలు
5
శుక్రవారం 3 మే 2024



బాల్య వివాహం జరిపించిన 14 మందిపై కేసు

లింగంపేట, మే 2 : మండలంలోని ఓ గిరిజన తండాలో ఇద్దరు మైనర్లకు బాల్య వివాహం జరిపించిన 14 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చైతన్యకుమార్ తెలిపారు. గత నెల 30న తండాలో పెళ్లి జరుగగా ఫిర్యాదు రావడంతో గురువారం జిల్లా చైల్డ్‌వెల్ఫేర్ సిబ్బంది, పోలీసులు తండాకు చేరుకుని విచారణ జరిపారు. విచారణలో ఇద్దరు మైనర్లకు బాల్య వివాహం చేసినట్లు తేలడంతో అమ్మయి, అబ్బాయి తల్లిదండ్రులతో పాటు పెళ్లికి సహకరించిన మరో పది మందిపై పంచాయతీ కార్యదర్శి మమత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

వేగంగా ధాన్యం.. కొనుగోళ్లు



ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ చంద్రమోహన్, అధికారులు

- ప్రతి రోజూ 10 వేల టన్నులు కొనుగోళ్లు చేస్తున్న అధికారులు
- జిల్లాలో ఇప్పటి వరకు లక్షా 55 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- 350 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం
- గత ఏడాది పోలిస్తే లక్షా 10వేల టన్నులు అధికంగా కొనుగోళ్లు
- రూ.235 కోట్ల చెల్లింపులు

కామారెడ్డి, మే 2(ఆంధ్రజ్యోతి)/భిక్కనూరు : జిల్లాలో ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలకు దండిగా ధాన్యం తరలి వస్తోంది. అకాల వర్షాలు కురుస్తుండడంతో రైతన్నలు వరి కోతలను ముమ్మరం చేశారు. దీంతో కేంద్రాల్లో వరి ధాన్యం కొనుగోళ్ల ఊపందుకున్నాయి. కేవలం రెండు రోజుల వ్యవధిలోనే 22వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారంటే రైతులు వరి రాసులను కేంద్రాలకు ఎంతమేర తరలిస్తున్నారో తెలుస్తోంది. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు లక్షా 55వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేశారు. 350 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అయితే గత ఏడాది ఇదే సమయంలో పోలిస్తే ఈసారి లక్షా 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అదనంగా కొనుగోలు చేశారు. అదేవిధంగా రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు చెల్లింపులు సైతం వెనువెంటే చేస్తున్నారు. ఇప్పటి వరకు 235 కోట్ల ధాన్యం డబ్బులు రైతుల ఖాతాలో జమ చేశారు..

350 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

జిల్లాలో యాసంగి సీజన్‌లో వరి ధాన్యం కొనుగోళ్లకై జిల్లా వ్యాప్తంగా 350 కొనుగోలు కేంద్రాలను అధికారులు ప్రారంభించారు. ఈ కేంద్రాలకు రైతులు పెద్ద మొత్తంలో ధాన్యాన్ని తరలిస్తున్నారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఐకేపీ, ప్రాథమిక సహకార సంఘాలు, మార్కెటింగ్ శాఖల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను గ్రామగ్రామానా ఏర్పాటు చేశారు. ధాన్యం సేకరణ కోసం జిల్లాకు గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా వచ్చిన ధాన్యాన్ని వెనువెంటనే కొనుగోలు చేసేందుకు స్థానిక ంగా అవసరమైన సావ ంగ్రి అయిన లారీ క్లీనర్‌లు, తేమ శాతం కొలిచే యంత్రాలు, ఎలక్ట్రానిక్ కాంటాలు, గన్నీ సంచులను అందుబాటులో ఉంచారు.

ఊపందుకున్న ధాన్యం కొనుగోళ్లు

జిల్లాలో ఇప్పుడిప్పుడే వరి ధాన్యం కొనుగోళ్ల ఊపందుకున్నాయి. ఇటీవల కురుసిన అకాల వర్షాలకు తడిసిపోయి పంట పచ్చిగా ఉన్నప్పటికీ కోత యంత్రాలతో వరిని కోస్తూ కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని రైతులు తరలిస్తున్నారు. గత వారం రోజుల వ్యవధిలోనే భారీ మొత్తంలో వరి ధాన్యం కేంద్రాలకు రైతులు తరలిస్తున్నారు. ఈ రెండు రోజుల వ్యవధిలోనే జిల్లా వ్యాప్తంగా 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారంటే కేంద్రాలకు వరి రాశులు ఎంత మేర వస్తున్నాయో అర్థమవుతోంది. జిల్లా వ్యాప్తంగా ప్రారంభించిన 350 కొనుగోలు కేంద్రాల నుంచి 1,55,270 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. 28,189 మంది రైతుల నుంచి రూ.342 కోట్ల విలువ చేసే వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు పౌర సరఫరాల శాఖ అధికారులు తెలిపారు. ఇందులో ఇప్పటి వరకు పలువురు రైతుల ఖాతాలో రూ.235 కోట్లు ధాన్యం డబ్బులను జమ చేశారు. ప్రతిరోజూ 10వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది.

గత ఏడాదితో పోలిస్తే లక్షా 10వేల మెట్రిక్ టన్నులు అధికంగా కొనుగోలు

జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల వేగవంతం చేసేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, అదనపు కలెక్టర్ చంద్రమోహన్‌లు ఎప్పటికప్పుడు పౌర సరఫరాల అధికారులతో సమీక్షిస్తూ ధాన్యం కొనుగోళ్ల ఊపందుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. అదనపు కలెక్టర్ ప్రతిరోజూ కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తున్నారు. గత ఏడాది ఇదే సమయంతో పోలిస్తే ఈసారి లక్షా 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 28,189 మంది రైతుల నుంచి 342 కోట్ల విలువ చేసే 1.55లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇదేరోజు గత సంవత్సరం యాసంగిలో 45,483 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.13.79కోట్ల డబ్బులను చెల్లించారు.

ట్యాబ్ ఎంట్రీ అయిన 48 గంటల్లోపు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ

- పౌర సరఫరాల జిల్లా మేనేజర్ నిత్యానందం

రైతులు ధాన్యం విక్రయించిన అనంతరం తమ సిబ్బంది రైతుకు సంబంధించి వివరాలను వెంటనే ట్యాబ్‌లో ఎంట్రీ చేస్తున్నారు. టాబ్ ఎంట్రీ పూర్తి అయిన 48 గంటల్లోపే డబ్బులు రైతుల అకౌంట్లలో జమ అవుతున్నాయి. ఇప్పటి వరకు జిల్లాలో 350 కొనుగోలు కేంద్రాల్లో లక్షా 55వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో రూ.235 కోట్లను జమ చేశాం. కలెక్టర్లతో పాటుగా తమ ఉన్నతాధికారులు కొనుగోలు కేంద్రాలను పర్యటిస్తున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు, కూలీలకు మెరుగైనా వసతులు కల్పించాం.



ధాన్యాన్ని లారీలో తరలిస్తున్న దృశ్యం

గత ఏడాదితో పోలిస్తే 1.10 మెట్రిక్ టన్నుల అధిక ధాన్యం ఈసారి కొనుగోలు చేశారు.

రోడ్లపై ధాన్యంతో ప్రమాదాలు

రైతులు ఎక్కువగా ధాన్యాన్ని ఆయా గ్రామాల్లో రోడ్లపై ఆరబెట్టడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కోవడంతో పాటుగా ధాన్యం కుప్పలతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టవద్దని పోలీసులు ఎన్నిసార్లు రైతులను అవగాహన పరిచినా కొందరి రైతుల తీరు మారడం లేదు. రోడ్డుకు సగం వరకు ధాన్యాన్ని ఆర బోయడంతో జిల్లా వ్యాప్తం గా ప్రమాదాలు జరిగిన సంఘటన లు చాలానే ఉన్నాయి. రైతులు సహకరించి ఇకముందైనా ధాన్యాన్ని కల్లాల్లో, ఖాళీ ప్రదేశాల్లో, కొనుగోలు కేంద్రాల వద్ద ఆర బెట్టుకోవాలని పోలీసు అధికారులు కోరుతున్నారు.

ఎన్నికల విధులను పారదర్శకంగా నిర్వహించాలి

- డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్

కామారెడ్డి టౌన్, మే 2: లోక్‌సభ ఎన్నికల విధులను ప్రతి ఒక్కరూ పారదర్శకంగా నిర్వహించాలని పోటీ చేస్తున్న ప్రతీ ఒక్కరిని ఒకే తరహాలో చూడాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. గురువారం న్యూఢిల్లీ నుంచి ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులతో మాట్లాడారు. పోటీలో ఎక్కువ మంది అభ్యర్థులు ఉన్న నియోజకవర్గాలకు అదనపు బ్యాలెట్ యూనిట్లు చేరుకున్నాయని, ఈవీఎం బ్యాలెట్ యూనిట్ల, ఎఫ్ఎల్‌సీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతీ ఒక్కరికి తప్పని సరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని, హోం ఓటింగ్ ప్రక్రియను నిబంధనల ప్రకారం హోం ఓటింగ్, పోస్టల్ బ్యాలె ట్ ఓట్ల వివరాలను పోటీలో ఉన్న అభ్యర్థులకు తెలియ జేయాలని అన్నారు. పోలి ంగ్ కంటే ముందుగానే 100 శాతం ఓటరు సవ ాచా ర స్లి ప్పులు ప్ర తీ ఒక్క ఓట ర ు కు ం అందేలా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రం లోకేషన్ ఓటర్లకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్ష న్ కేంద్రం వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 78 శాతం ఓటరు స్లిప్పులు పంపిణీ చేశామని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే సిబ్బంది కోసం ఎల్లారెడ్డి అసెంబ్లీ సెగ్మెంట్‌లో తహసీల్దార్ కార్యాలయం, కామారెడ్డి అసెంబ్లీ సెగ్మెంట్‌లో జిల్లా సమీకృత కార్యాలయ సముదాయం, బిచ్కుందలో ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలను, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూంలను ఏర్పాటు చేశామని తెలిపారు. మే 4, 5 వరకు హోం ఓటింగ్ పూర్తి చేసేందుకు 25 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సింధూశర్మ, ఏవో మసూర్ అహ్మద్, ఎన్నికల విభాగం అధికారులు ప్రేమ్‌కుమార్, సుమలత తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీలు

ఎన్నికలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులనైనా చేయవచ్చు

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని కామారెడ్డి, జుక్కల్, ఎల్లారెడ్డి, బాన్సువాడ అసెంబ్లీ సెగ్మెంట్‌ల పరిధిలో ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి అంశాలైన సాధారణ పరిశీలకుల దృష్టికి తేవచ్చని, ఫిర్యాదు చేయవచ్చని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి.పాటిల్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల సాధారణ పరిశీలకుడు గోపాల్‌జీ తివారి ఈనెల 4న కామారెడ్డి పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఎన్నికలతో ముడిపడిన ఏ విషయమైన ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీలు, అభ్యర్థులు పరిశీలకుడిని నేరుగా కలిసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. నేరుగా కలవలేని వారు 79956 92890కు ఫోన్ ద్వారా సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు.

ర్యాండమైజేషన్ పూర్తి

అనుబంధ ర్యాండమైజేషన్‌ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి.పాటిల్ అన్నారు. గురువారం ఈవీఎం గోదాముల్లో ఇటీవల హైకోర్టు ఆదేశాల మేరకు రిలీజ్ అయిన 791 ఈవీఎంలతో పాటు రిజర్వ్‌లో ఉన్న 191 కలిపి మొత్తం 990 ఈవీఎల అనుబంధ ర్యాండమైజేషన్‌ను పూర్తి చేశారు. జహీరాబాద్ పార్లమెంట్ స్థానానికి 19 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నందున అదనపు బ్యాలెట్ యూనిట్ల అవసరం ఉన్నందున అనుబంధ ర్యాండమైజేషన్ చేశామని తెలిపారు. జుక్కల్‌కు 319, ఎల్లారెడ్డికి 338, కామారెడ్డికి 333 ఈవీఎంలను కేటాయిస్తామన్నారు.

ఎండ తీవ్రతతో..

పశువులకు తిప్పలు

మద్నూర్, మే 2: ఎండలు దంచుతున్నాయి. ఉష్ణోగ్రతలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. ప్రజలు తమకు కావాల్సిన వాటిని సమకూర్చుకోగా, నోరు లేని పశువుల పరిస్థితి ఏంటి, ప్రజలు ఎండకు భయపడి బయటకు వెళ్లే పరిస్థితి లేదు. అవి నీళ్ల కోసం, మేత కోసం ఎలా తాపత్రయ పడుతున్నాయో పై ఫొటోలో కనిపిస్తున్నాయి. మండలంలోని ఆయా గ్రామాల్లో పశువులు నీడ కోసం చెట్లను ఆశ్రయిస్తుండగా, మేత, నీళ్ల కోసం ఎండను సైతం కాదని అటవీ ప్రాంతంలో తిరుగుతున్నాయి. గతంలో ఏర్పాటు చేసిన నీటి తొట్టీలు వృథాగా మారాయి.



నీడ కోసం చెట్టు నీడకు చేరిన మేకలు



మేత కోసం పశువుల పాట్లు

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు

గాంధారి, మే 2: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు అన్నారు. గురువారం మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గుడిమెట్ స్టేజ్ వద్ద నుంచి బైక్ ర్యాలీ ప్రారంభించి మండలంలోని వివిధ గ్రామాలు తండాల్లో తిరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడి ఉందని ఐదు సంవత్సరాల్లో నియోజకవర్గాన్ని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున అభివృద్ధి చేస్తానన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను గెలిపించాలని సూచించారు. ఇప్పటికే నియోజకవర్గంలో 100 కోట్లపైన అభివృద్ధి జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎల్లారెడ్డి నియోజకవర్గ రూపురేఖలు మారుస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఏ విధంగా గెలిపించారో అదేవిధంగా సురేష్‌షెట్కార్‌ను గెలిపించాలని కోరారు. ప్రతీ కార్యకర్తను గుండెల్లో పెట్టుకుని కాపాడుకునే బాధ్యత మదన్‌మోహన్‌రావుదని అన్నారు. కాగా కాంగ్రెస్ పార్టీలో సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు జడ్పీటీసీ శంకర్‌నాయక్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.



గాంధారిలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

లింగంపేటలో కాంగ్రెస్‌లో చేరిన కుల సంఘాల నాయకులు

లింగంపేట: మండలంలోని ఐలాపూర్, ముంబాజిపేటలకు చెందిన మున్నూరుకాపు, ముదిరాజ్ సంఘాలకు చెందిన సభ్యులు గురువారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఐలాపూర్‌కు చెందిన మున్నూరుకాపు సభ్యులు, ముంబాజిపేటకు చెందిన ముదిరాజ్ సంఘ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో సురేష్‌షెట్కార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఎంపీగా సురేష్‌శెట్కార్, ఎమ్మెల్యేగా నేను ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల కోడ్ ముగియగానే నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లు, కుల సంఘాల భవనాలు మంజూరు పత్రాలను అందజేస్తానని ఆయన తెలిపారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఏ ఆపద వచ్చినా తాను ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్, జడ్పీటీసీ సంతోష్‌రెడ్డి, ఎంపీపీ అబ్దుల్ నయీం, నాయకులు రఫీక్, ఫతియోద్దీన్, ఎల్లమయ్య, మాకం రాములు, సుప్పాల రాజు, నగేష్, అశోక్, రాజు, భైరయ్యలతో పాటు నాయకులు ఉన్నారు.

బియ్యం అక్రమ రవాణా జరగకుండా దాడులు నిర్వహిస్తున్నాం

- జిల్లా అదనపు కలెక్టర్ చంద్రమోహన్

కామారెడ్డి టౌన్, మే 2: జిల్లాలో బియ్యం అక్రమ రవాణా జరగకుండా విస్తృతంగా దాడులు చేస్తూ కేసులు నమోదు చేస్తున్నామని అదనపు కలెక్టర్ చంద్రమోహన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తరచూ పౌర సరఫరాల శాఖ, ఎన్‌ఫోర్స్‌మెంట్, విజిలెన్స్ బృందాలు, తహసీల్దార్లు జిల్లాలో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నట్లు తెలపారు. పీడీఎస్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న చౌకధరల దుకాణాలపై కూడా కేసులు నమోదు చేస్తూ ఆస్తులను స్వాధీన పరుచుకుంటున్నామని తెలిపారు. జనవరి 2024 నుంచి ఇప్పటి వరకు జిల్లాలో 531.96 క్వింటాళ్ల బియ్యాన్ని సీజ్ చేయడంతో పాటు రూ.9లక్షల 21వేల ఆస్తులను జప్తు చేసి కేసులు నమోదు చేశామని అన్నారు. అక్రమ రవాణాకు సంబంధించి ఏదైన సమాచారం తెలిసినా, ఫిర్యాదు వచ్చినా మరుక్షణమే దాడులు నిర్వహించి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అక్రమ పీడీఎస్ రవాణా, స్టోరేజీలపై దాడులు చేసి 6-ఏ కేసులు నమోదు చేయాలని ఆదేశించామని చంద్రమోహన్ తెలిపారు.

జిల్లా అంతటా 43 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతల నమోదు

కామారెడ్డి టౌన్, మే 2: జిల్లా వ్యాప్తంగా 43 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గురువారం కామారెడ్డిలో 43.8 డిగ్రీలు, రామారెడ్డి 43.3, బిచ్కుంద 43.2, ఎల్పుగొండ 42.7, ఆర్గొండ 42.6, గాంధారి 42.5, కొల్లూర్ 42.4, మాచాపూర్ 42.4, జోంగ్లి 42.2, బీర్కూర్ 42.2, హసన్‌పల్లి 42.2, భిక్కనూర్ 42.2, బొమ్మన్‌దేవునిపల్లి 42.0, సదాశివనగర్ 42.0, తాడ్వాయి 42.0, పిట్లం 41.8, మేనూర్ 41.8, దోమకొండ 41.8, నస్రూల్లాబాద్ 41.2, లింగంపేట 41.2, సర్వాపూర్ 41.0, జుక్కల్ 40.8, పెద్దకొడప్‌గల్ 40.7, నాగిరెడ్డిపేట 40.6, లచ్చపేట 40.5, సోమూర్ 40.4, ఇసాయిపేట 40.4, ముక్డుంపూర్ 40.4, బీబీపేట 40.2, రామలక్ష్మణ్‌పల్లి 40.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

కాంగ్రెస్‌వి అన్నీ మోసపూరిత వాగ్దానాలే

● బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి

వర్ని, మే2: బస్సు హామీ తప్ప కాంగ్రెస్ పార్టీవి అన్నీ మోసపూరిత వాగ్ధాలేనని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం తగిలేపల్లి గ్రామంలో వంజరి సంఘం అధ్యక్షుడు సయ్యారం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గజ్వేల్‌లో మాజీ సీఎం కేసీఆర్, సిరిసిల్ల, సిద్దిపేటల్లో కేటీఆర్, హరీష్‌రావు కట్టనన్ని ఇళ్లను బాన్సువాడ నియోజకవర్గంలో 11వేల ఇళ్లను నిర్మించి నెంబర్ 1స్థానంలో నిలిపానని అన్నారు. తగిలేపల్లి గ్రామంలో రూ.4కోట్ల అభివృద్ధి పనులు చేపడితే ముక్కు మొఖం తెలియని వ్యక్తికి 60ఓట్ల మెజారిటీ ఇచ్చి తనకు మైనస్ ఓట్లు ఇవ్వడం మీరిచ్చిన బహుమానం ఇదా అంటూ ఆవేదన వ్యక్తంచేశారు. ఎల్లారెడ్డిలో ఏనుగు రవీందర్ రెడ్డి కేవలం మూడు ఇళ్లను మాత్రమే నిర్మించారని అక్కడ మొఖం చెల్లక ఇక్కడ పెత్తనం కోసం పాకులాడుతున్నారని విమర్శించారు. పేదల కోసం నిర్మించిన ఇళ్లకు రూ.400కోట్లు మాత్రమే మంజూరు చేశారని, ఇంకా 26కోట్ల పెండింగ్ బిల్లుల కోసం మంత్రి వద్ద మొర పెట్టుకుంటే ఏనుగు రవీందర్‌రెడ్డి వాటిని ఇవ్వకుండా అడ్డు పడుతున్నారని వాపోయారు. ఈ విషయంలో మంత్రి సైతం తప్పించుకుంటున్నారని ఆరోపించారు. ఎన్నికల తర్వాత తాను, తన భార్య, కుమారులతో కలిసి పెండింగ్ బిల్లులు వచ్చేవరకు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపడతామని హెచ్చరించారు. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బాలరాజు, నాయకులు పండరి, విండో ఉపాధ్యక్షులు శంకర్, అల్లం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఆటో చోరీ

● గంటల వ్యవధిలోనే పట్టుకున్న పోలీసులు

బోధన్ రూరల్, మే2: బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం ఉదయం ఆటో చోరీకి గురైంది. అయితే ఫిర్యాదు అందుకున్న పోలీసులు చోరీ జరిగిన కొన్నిగంటల లోపే పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ఆటోను దొంగలించిన వ్యక్తిని పట్టుకున్నారు. బోధన్‌కు చెందిన ఇస్మాయిల్ టీఎస్16యుబీ6281 అనే వ్యక్తికి చెందినది. ఆటోను అంబేద్కర్‌చౌరస్తాలో నిలిచి బయటపనులకు వెళ్లగా గుర్తుతెలియని వ్యక్తి వేరే తాళంతో ఆటోను దొంగలించారని పట్టణ సీఐ వీరయ్య తెలిపారు. బాధితుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగానే సిబ్బంది అప్రమత్తమై సీసీ ఫుటేజీల ద్వారా అన్నికోణాల్లో దర్యాప్తు చేపట్టి దొంగలించిన ఆటోను ఊట్‌పల్లి గ్రామశివారులో పట్టుకున్నామన్నారు. ప్రజలు తమ వాహనాలను జాగ్రత్తగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఆటో దొంగలించిన ఘటనలో వెంటనే పట్టుకున్న పోలీసులను బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అభినందించారు.

ఉపాధి కూలీలకు మజ్జిగ, పండ్ల పంపిణీ

వర్ని, మే 2: వర్ని మండలంలోని ఎస్ఎన్‌పురం గ్రామ పంచాయతీ పరిధిలో కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ నేమాని నాగమణి వీర్రాజు ఆధ్వర్యంలో ఉపాధిహామీ కూలీలకు అరటి పండ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీసీసీ డెలిగేషట్ డాక్టర్ కూనిపూర్ రాజారెడ్డి, వర్ని ఎంపీపీ మేక లక్ష్మీ వీర్రాజు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు మొయిన్, డీసీసీ డెలిగేట్ గంగాప్రసాద్, రాష్ట్ర మైనారిటీ మాజీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ భారీ, గ్రామ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి హర్ష, ఉపాధ్యక్షుడు శ్రీను, దామినేని బొజ్జ శ్రీను, నాగరాజు, వంక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నీటికుంటలో మునిగి వ్యక్తి మృతి

బోధన్‌రూరల్, మే2: ప్రమాదవశాత్తు నీటి కుంటలో మునిగి ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన సాలూర మండల కేంద్రంలోని శివారులో చోటుచేసుకుంది. మండల కేంద్రంలోని శివారులో పొలంలోని నీటికుంటలో మునిగి వ్యక్తి మృతి చెందినట్లు బోధన్ రూరల్ ఎస్సై నాగనాథ్ తెలిపారు. నాగన్‌పల్లి గ్రామానికి చెందిన మంత్రి సంజీవ్ (40) అనే వ్యక్తి పొలం నీటి కుంటలో బోరుమోటారు తీయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు బుధవారం సాయంత్రం మునిగిపోయ్యాడని, గురువారం ఉదయం కుంటలో శవమై తేలాడని ఎస్సై తెలిపారు. మృతుడి భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహన్ని బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు వెల్లడించారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కార్యకర్తలు

సిరికొండ, మే 2: పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు గురువారం ఎమ్మెల్యే భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సిరికొండ మండలం తూంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఏశాల మహేందర్, జింకారాజు, శ్రీకాంత్, భూమగౌడ్, బి.గంగాధర్, లక్షపతి, భిక్షపతి, టి.గంగాధర్, మంగళి రవి, రాజేందర్, రాజుతో పాటు 50 మంది కార్యకర్తలు ఎమ్మెలే భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరివెంట జడ్పీటీసీ సభ్యుల మాలవత్ మాన్‌సింగ్ డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్, డీసీసీ నాయకులు బాల్‌రాజ్ నాయక్, తదితరులు ఉన్నారు.

నవీపేటలో యువకుడి అదృశ్యం

నవీపేట, మే 2: మండల కేంద్రానికి చెందిన మ్యాతరి నందు (28) యువకుడు అదృశ్యమయ్యాడని ఎస్సై యాదగిరి గౌడ్ తెలిపారు. ఏప్రిల్ 29న పొలం వద్ద ధాన్యం తూకాన్ని చూసి రావాలని తండ్రి నర్సయ్య.. నందుకు చెప్పగా అతడు వెళ్లలేదు. దీంతో తండ్రి నర్సయ్య మందలించడంతో.. కోపంతో ఏప్రిల్ 30న బయటకు వెళ్లిన నందు తిరిగి ఇంటికి రాలేదని, అదే రోజున తండ్రికి ఫోన్ చేసి తన కోసం వెతకవద్దని చెప్పి ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడని తండ్రి నర్సయ్య ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మోదీ అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన లక్ష్యం

● అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా



నగరంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ధన్‌పాల్

పెద్దబజార్, మే 2: మోదీ అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన లక్ష్యం అని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. గురువారం నగరంలోని 15వ డివిజన్‌లోగల అర్సపల్లిలో ఇంటింట ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. యువత కోసం నరేంద్రమోదీ ప్రపంచ స్థాయి విద్యాసంస్థలు ఐఐటీ, ఎయిమ్స్ తీసుకువచ్చారని అన్నారు. ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకం ద్వారా మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కల నెరవేరుస్తున్నారని అన్నారు. కట్టెల పోయితో పేద మహిళలకు అనారోగ్య సమస్యలపాలు కాకుండా ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా 20కోట్ల కుటుంబాలకు ఉచిత వంట గ్యాస్ కనెక్షన్ పంపిణీ చేశారని అన్నారు. 400 ఎంపీలతో నరేంద్రమోదీ ప్రధానమంత్రిని చేస్తే మన దేశ ఆర్థిక వ్యవస్థను మూడోస్థానానికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇంచార్జి రమేష్, నవీన్, 95వ బూత్ అధ్యక్షుడు సత్యనారాయణ, పరుశురాం, జగన్, గంగాధర్, నర్సయ్య, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

అర్వింద్‌ను భారీ మెజారిటీతో గెలిపించండి

● ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



దేగాంలో చాయ్‌పే చర్చలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

ఆర్మూర్‌రూరల్, మే2: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి అన్నారు. గురువారం ఆలూర్ మండలం దేగాంలో చాయ్‌పే చర్చ, మచ్చర్లలో ఉపాధి హామీ కూలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఇరుపార్టీల నాయకులు కుమ్మక్కై రాజకీయలు చేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో అవసరమైన అభివృద్ధి పనులు తాను చేయిస్తానని ఎంపీగా అర్వింద్‌ను గెలిపిస్తే నిధులు పెద్దమొత్తంలో తీసుకువచ్చి మరింత అభివృద్ధి జరిగే అవకాశం ఉంటుందన్నారు. ఆగస్టు నుంచి ప్రతీ గ్రామంలో ఇళ్ళ నిర్మాణాలు చేపట్టానున్నామని తెలిపారు. దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని మరోమారు ప్రదానిగా నరేంద్రమోదీని గెలిపిస్తే ప్రపంచంలోనే భారతదేశం శక్తివంత దేశంగా తయారవుతుందని ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి అన్నారు. బీజేపీకి ఓటు వేసి అర్వింద్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు విజయభారతిరెడ్డి, పాలెపు రాజు, కంచెట్టి గంగాధర్; బండారి యాదగిరి, అబ్బి గంగారాం, కలిగోట గంగాధర్, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

● దేశం, ధర్మ రక్షణ కోసం బీజేపీని గెలిపించాలి

బోధన్‌రూరల్, మే2: దేశం, ధర్మ రక్షణ కోసం బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్‌ను గెలిపించాలని బీజేపీ బీజేపీ రాష్ట్ర నాయకులు నర్సింహ రెడ్డి అన్నారు. గురువారం బోధన్ పట్టణంలోని పలు వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దేశ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని, మూడోసారి మోడీ ప్రధానమంత్రి కావాలని చూస్తున్నారన్నారు. గత 10సంవత్సరాల కాలంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక అభివృద్ధి పనులు చేపట్టిందని అన్నారు. కేంద్రంలో మూడోసారి నరేద్ర మోడీ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి బీజేపీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అరవింద్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బీజేపీ పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, సుధాకర్ చారి, తదితరులు పాల్గొన్నారు.

ధర్మాన్ని గెలిపించాలంటే అర్వింద్‌కు ఓటు వేయాలి

● ఎంపీ అరవింద్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డీ మోహన్ రెడ్డి

రెంజల్,మే2: దేశాన్ని ధర్మాన్ని వైపు నడిపిస్తూ నరేంద్రుడి పాలనలో భారత దేశం సుభిక్షంగా ఉందని, ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయని ధర్మాన్ని గెలిపించాలంటే మరోసారి బీజేపీకి అధికారం కట్టబెట్టాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డీ మోహన్ రెడ్డి అన్నారు. గురువారం రెంజల్ మండల కేంద్రంతో పాటు నీలా గ్రామంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి అరవింద్ తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఉపాధి హామీ కూలీలు పనులు నిర్వహిస్తున్న చోట అక్కడికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో నరేంద్ర మోడీ సంక్షేమాన్ని పథకాలు, అభివృద్ధిని వివరిస్తూ మరోసారి బీజేపీకి అవకాశం కల్పించాలని సూచించారు. గత పదేళ్లలలో మోడీ పాలనతో అభివృద్ధి చెందిన భారత దేశం మరోమారు ముందుకు వెళ్లాలంటే మూడోసారి నరేంద్ర మోడీని ప్రధానమంత్రి చేస్తే మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అరవింద్ నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డు తెచ్చిస్తారని జిల్లాను అన్ని రకాలుగా అరవింద్‌కు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. మరోసారి అధికారంలోకి వస్తే ఉపాధి కూలీల రేటును 400రూపాయలకు పెంచుతామన్నారు. పేదల అభ్యున్నతికి వారి సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోపికృష్ణ, ఎంపీపీ రజిని కిషోర్, వైస్ ఎంపీపీ యోగేష్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మేక సంతోష్, బీజేపీ ప్రధాన కార్యదర్శి సంగెం శ్రీనివాస్, పోచయ్య, మాజీ మండల అధ్యక్షుడు చుక్క రాజు, గాండ్ల ప్రసాద్, రాకేష్ రెడ్డి, శివ కుమార్, గంగాధర్, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీ హాస్టళ్లు యధావిధిగా కొనసాగించాలి

● పీడీఎస్‌యూ నాయకుల డిమాండ్



మాట్లాడుతున్న పీడీఎస్‌యూ నాయకుడు రాజేశ్వర్

డిచ్‌పల్లి,మే 2: తెలంగాణ యూనివర్సిటీ హాస్టళ్లని యధావిధిగా కొనసాగించాలని విద్యార్థులను నుంచి ఎటువంటి మెస్ చార్జీలను వసూళ్ల చేయొద్దని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ డిమాండ్ చేశారు. గురువారం వర్సిటీలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ.. వర్సిటీలో చదువుతున్న విద్యార్థులకు పోటీ పరీక్షలు, మరియు ఇతర పరీక్షలు దగ్గరలోనే ఉన్నాయని, పరీక్షలకు ప్రిపేర్ కావడానికి సమయం తక్కువ ఉన్నందున దూరభారంతో ఇంటికి వెళ్లి చదవలేని పరిస్థితి ఉందని వర్సిటీలో చదువుతున్న విద్యార్థులంత మధ్యతరగతి, పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులేనని కావున వర్సిటీ హాస్టళ్లను వేసవి సెలవుల దృష్ట్యా మూసివేయకుండా కొనసాగించాలని ఆయన వర్సిటీ అధికారులను డిమాండ్ చేశారు. ఈ విలేకర్ల సమావేశంలో పీడీఎస్‌యూ నాయకులు ప్రిన్స్, దేవిక, శివసాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

దాహం తీరేదెలా..

- రోజురోజుకూ పెరుగుతున్న ఎండ తీవ్రత
- నిరుపయోగంగా నీటి తొట్టీలు
- మూగ జీవాలకు తప్పని ఇబ్బందులు



కళ్యాణి గ్రామంలో నీరు లేకుండా ఉన్న పశువుల తొట్టి



శుభ్రంగా లేని నీటి తొట్టిలో రంగు మారిన నీరు

ఎల్లారెడ్డి, మే 2 : రోజురోజుకు ఎండలు మండిపోతున్నాయి. ఎండలు తీవ్రంగా ఉండటంతో అడవి ప్రాంతాల్లోని వాగులు, కుంటలు, చెరువులలలో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. దీంతో మూగ జీవాలు దాహార్తిని తీర్చడం కోసం ప్రభుత్వం గ్రామాల్లో నీటి తొట్టీలను ఏర్పాటు చేసింది. అందులో నీళ్ళను ట్యాంకుల నల్లాల ద్వారా వాటిలో నీటిని నింపాలి. కాని కొన్ని గ్రామాలలో ఎక్కడికక్కడే నీటితో చెత్తా చెదారంతో వృధాగా దర్శనమిస్తున్నాయి. ఎల్లారెడ్డి మండలంలోని చాలా గ్రామాలలో ఎటు చూసినా పశువుల కోసం నిర్మించిన నీటితో నీరు లేకపోవడంతో పశువుల దాహం కోసం అలమటిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాలలో పశువుల కోసం కొన్ని వేలు ఖర్చు చేస్తూ నీటి తొట్టీలు నిర్మిస్తే నీరు లేక వృధాగా మారుతున్నాయి. కొన్ని గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా నీటి తొట్టీల నిర్మాణం తూతూ మంత్రంగా నిర్మించారు. అవసరం ఉన్న చోట కాకుండా అనవ సరం ఉన్న చోట నీటి తొట్టీలు నిర్మించి అధికారులు చేతులు దులుపు కున్నారు. అయితే సంబంధిత గ్రామ పంచాయితీ సిబ్బంది పశువుల తొట్టీలను పట్టించుకోక నీటిని నింపకపోవడంతో వేసవి కాలంలో పశువులు నీటి కోసం కొట్టుమిట్టాడుతున్నాయి. పలు గ్రామాలలో నిర్మించిన నీటితో పూర్తిగా ధ్వంసం అయ్యాయి. సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం, నీటి సరఫరా లేక చెత్తాచెదారంతో నిండి నిరుపయోగంగా మారాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నీటి తొట్టీలకు మరమ్మతులు చేసి పశువుల తొట్టీలలో నీటిని నింపి మూగజీవాల దాహాన్ని తీర్చాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన అధికారులు



చంద్రయాన్‌పల్లిలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న డిప్యూటీ కమీషనర్ వెస్లీ

ఇందల్వాయి, మే 2: ఇందల్వాయి మండలంలోని చంద్రయాన్‌పల్లి గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను గురువారం డిప్యూటీ కమీషనర్ వెస్లి, డీఆర్‌డీవో సాయాగౌడ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పని ప్రదేశానికి వెళ్లి ఉపాధి హామీ కూలీలు చేస్తున్న పనులను పరిశీలించి వారితో మాట్లాడారు. తీవ్రమైన ఎండలు ఉన్నందున ఉదయం తొందరగా వచ్చి పనులు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం పనిచేస్తే రోజుకు 300 రూపాయల కూలీ వస్తుందని చెప్పారు. పని ప్రదేశంలో కూలీలతో మాట్లాడి అధికారులు సరైన నీటి వసతి, నీడ కోసం టెంట్లు వేయిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. వారు అడిగిన ప్రశ్నలకు కూలీల నుండి సరైన సమాదానం రాకపోవడంతో ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి కూలీకి కొలతల ప్రకారం పని ఇచ్చి వారికి ఎంత కూలీ వస్తుందో వివరంగా చెప్పాలని సూచించారు. వేసవిలో పని చేసిన వారికి అదనపు ఛార్జీలు ఉంటాయని అట్టి విషయం కూలీలకు తెలియజేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు రోజుకు కనీసం 200 రూపాయలు కూలీ వచ్చే విధంగా పనులు చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం నుండి అన్ని సౌకర్యాలు ఉంటాయని చేసిన పనికి వారం రోజుల్లోనే డబ్బులు ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అంబుడ్స్‌మెంట్ శ్రీనివాస్, డీఎల్‌పీవో శ్రీనివాస్, ఎంపీడీవో అనంత్‌రావు, ఏపీవో పోశెట్టి, పీఏలు మోతిరాం, సుప్రజ, పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

గడ్కోల్‌లో ఘనంగా మేడే ఉత్సవాలు



గడ్కోల్లో మేడే ఉత్సవాలను నిర్వహిస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

సిరికొండ మే 2 : మేడే వారోత్సావాల్లో భాగంగా మండలంలోని గడ్కోల్ గ్రామంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఎర్రజెండాను ఎగుర వేసి అమరులైన కార్మికుల కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏఐకెఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కారల్ మార్క్స్ మాట్లాడుతూ ఎనిమిది గంటల పనిదినాల కోసం కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక హక్కులను నేడు నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో గల బీజేపీ ప్రభుత్వం హరించి వేయడంతో పాటు 12 గంటల పని విధానాన్ని తీసుకొచ్చారని ఆరోపించారు. కార్మికుల ఉద్యోగ భద్రను పూర్తిగా మరిచిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేవారు. ప్రతి యేట రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన మోదీ ఆ ఊసే మరిచిపోయారని ఆయన అన్నారు. కార్మికులు కోల్పోతున్న హక్కుల సాధన కోసం పెద్ద ఎత్తున ఉద్యమించాలని కారల్ మార్క్స్ కోరారు. ఈ కార్యక్రమంలో నిమ్మల భూమేష్,గులాం హెస్సేన్,కృష్ణ,సత్యవ్వ,వసంత,శివరాజ్,సునీత,జ్యోతి, బుజ్జి మల్కి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

● మోదీ సర్కార్‌ను గద్దె దించాలి

మేడే వారోత్సావాల సందర్భంగా ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో గడ్కోల్ గ్రామంలో అరుణా పతాకాన్ని ఎగుర వేసిన అనంతరం జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తున్న మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజలను కోరారు. సంఘటిత, అసంఘటిత కార్మికులకు ఉద్యోగ, ఉపాధి,పని భద్రత కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీస వేతనాల చట్టాన్ని అమలు చేసి సమాన సమాన వేతనాన్ని చెల్లించాలని రమేష్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దామోదర్,కిషోర్,రాములు,ప్రదీప్,రాజేశ్వర్, లతా,లావన్యసాయిలు తదితరులు పాల్గొన్నారు.

రూరల్ నియోజక వర్గంలో బూత్ కమిటీల ఏర్పాటు



మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

మోపాల్, మే 2: నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి జీవన్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పార్టీ కార్యకర్తలను సూచించారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రూరల్ నియోజకవర్గం పార్టీ కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో బూత్ కమిటీలను నియమించారు. 15 బూత్ కమిటీలకు ఐదుగురు సభ్యులను నియమించడం జరిగిందని ప్రతిరోజు వీరు ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వారికి వివరించాలని సూచించారు. అదేవిధంగా ప్రతిరోజు గ్రామంలో ఇంటింటికి తిరిగి విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో నియోజకవర్గం ముఖ్య నాయకులు, సొసైటీ చైర్మన్లు, తాజామాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

● కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

ముప్కాల్: మండలంలోని రెంజర్ల, వేంపల్లి, నాగంపేట్, కొత్తపల్లి గ్రామాలలో ఉపాధి హామీ కూలీలను కలిసి రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపిస్తే రైతులు, బడుగు బలహీనవర్గ, కులాల గలం పార్లమెంట్‌లో వినిపిసారని ఆయన తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చెప్పిన ఆరు గ్యారంటీలో నాలుగు గ్యారంటీలు ఇప్పటికే అమలు చేశారన్నారు. మిగతా వాటిని కూడా ఆగస్టు 15వ తేదీలోపు పూర్తి చేయబోతున్నామని ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీయే అని రాబోయే రోజుల్లో ఉపాది హామీ కూలీలకు రూ.12వేలు ప్రభుత్వం చెల్లించబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముత్యంరెడ్డి, డీసీసీ డెలిగేట్ సెక్రెటరీ జైడి చంద రవి, డీసీసీ ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బద్దం రెడ్డి, నర్సారెడ్డి, మహిపాల్, శ్రీకాంత్, రాజు, వెంకట్, మహేష్, రాజన్న, మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

● కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

బోధన్‌రూరల్,మే2: తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగానే దేశంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పాషా మొయినోద్దీన్‌లు అన్నారు. గురవారం బోధన్ మండలంలోని ఊట్‌పల్లి, అమ్దాపూర్, తదితర గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామాల్లోని ఇంటింటా తిరుగడంతో పాటు ఉపాధి హామీ కూలీలతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను అమలు చేస్తుందని అలాగే కేంద్రంలో అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలవుతాయన్నారు. నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగేశ్వర్ రావు, మాజీ సొసైటీ చైర్మన్ పోరెడి గంగాధర్, సాయిలు, దండు సాయిలు, నరేష్, బొర్ర పల్లన్న, అశోక్, నర్సయ్య, ఖదర్ పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

డొంకేశ్వర్: డొంకేశ్వర్ మండలం అన్నారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీసర్పంచ్ మంగళవారం పోశన్న బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ పి.వినయ్‌కుమార్‌రెడ్డి గురువారం పోశన్నకు కాంగ్రెష్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి గెలుపు కోసం పని చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూమేష్‌రెడ్డి, గణేష్‌గౌడ్, ఉద్ద చిన్నయ్య, నవీన్‌రెడ్డి, గంగారెడ్డి, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలి

రెంజల్,మే2: ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మొబిన్‌ఖాన్ ఆధ్వర్యంలో దూపల్లి, దండిగుట్ట గ్రామాలలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోను వివరించారు. ఆరు గ్యారంటీల అమలు తీరును వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో ప్రజలు ఉపాధి పొందుతున్నారని, పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నాగభూషణం రెడ్డి, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ధనుంజయ్, మాజీ మండల అధ్యక్షులు సీహెచ్ రాములు, సాయిరెడ్డి, మాజీ ఎంపీటీసీ మోహన్, మాజీ సర్పంచ్‌లు సురేందర్ గౌడ్, జావీదోద్దీన్, నాయకులు సాయిబాబా గౌడ్, పోచయ్య, మోహన్, షంషోద్దీన్, సిద్ద సాయిలు, పురం నర్సయ్య, ఉన్నారు.

కాంగ్రెస్, బీజేపీలను నమ్మొద్దు

● బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్



ఆలూర్‌లో రోడ్‌షోలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి

ఆర్మూర్‌రూరల్, మే2: కాంగ్రెస్, బీజేపీలను నమ్మవద్దని ప్రజలను మోసగించేందుకు మరోసారి ముందుకు వస్తున్నాయని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. గురువారం రాత్రి ఆలూర్ మండల కేంద్రంలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. ఎన్నికల ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలేదన్నారు. ఎంపీగా తనను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి ఎల్లవేళల సేవలందిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు కేఆర్. సురేష్‌రెడ్డి, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి, రాజారాంయాదవ్, జడ్పీటీసీ మెట్టు సంతోష్, మాజీసర్పంచ్ కల్లెం మోహన్, ఎంపీటీసీ బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

● హామీల అమలులో కాంగ్రెస్, బీజేపీలు విఫలమే: ఎమ్మెల్యే వేముల

మోర్తాడ్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు పూర్తిగా విఫలమయ్యాయని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. గురువారం రాత్రి మండలంలోని తిమ్మాపూర్, దొన్కల్ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థి దర్మ పురి అర్వింద్ తమ పదవి కాలంలో ప్రజల వద్దకు రాలేదని, ప్రజల సమస్యలు పట్టించుకోలేదని అన్నారు. బాజిరెడ్డి గోవర్ధన్ ప్రజల మనిషి, ఎల్లవేళల ప్రజలకు అందుబాటులో ఉంటారని అన్నారు. బాజిరెడ్డి గోవర్ధన్‌ను ఎంపీ అభ్యర్థిగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీసర్పంచ్ చిన్నారెడ్డి, సొసైటీ చైర్మన్ గడ్డం పాల్గొన్నారు.

చైన్‌స్నాచర్‌ను పోలీసులకు అప్పగింత

ఖిల్లా, మే 2: నగరంలో గొలుసు దొంగతనాలు పెరిగి పోతున్నాయి. ఇటీవల నగరంలోని రాజీవ్‌గాంధీ విగ్రహం సమీపంలో ఆటో దిగుతున్న మహిళ మెడలో నుంచి 2న్నర తులాల బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తులు బైక్‌పై వచ్చి అపహరించిన ఘటనను మరువక ముందే నగరంలోని మూడో టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని సుభాష్‌నగర్‌లో గల రామాలయం వద్ద గురువారం మరో బంగారుగొలుసు అపరహరణ యత్నిస్తున్న ఘటన జరిగింది. నగరంలోని సుభాష్‌నగర్‌కు చెందిన సిహెచ్.పుష్ప తన మనువరాలితో కలిసి రామాలయానికి వచ్చింది. గుడిలో దర్శణం చేసుకుని బండి ఎక్కి వెళ్తుండగా నడుచుకుంటూ వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి ఆమె దృష్టిని మరల్చి ఆమె మెడలో నుంచి గొలుసు అపహరించేందుకు యత్నించగా గట్టిగా కేకలు వేయడంతో స్థానికులు అప్రమత్తమై ఆ వ్యక్తిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. విచారణ జరిపి కేసునమోదు చేస్తామని ఎస్ఐ. ఎల్.ప్రవీణ్ తెలిపారు.

దివ్యాంగులను సంఘటితం చేయడమే లక్ష్యం

సిరికొండ మే 2: అసంఘటితంగా ఉన్న దివ్యాంగులను సంఘటితం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని నూతనంగా మండల దివ్యాంగుల అధ్యక్షుడిగా ఎన్నికైన రొండ్ల శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు.గురువారం సిరికొండలో సమావేశమైన దివ్యాంగులందరు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈసందర్బంగా అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ సంఘటితం చేసి తమకు తాముగా ఒకరికొకరు సహాయం చేసుకునేలా చూస్తామన్నారు. దివ్యాంగులంటే సమాజం చాలా చిన్న చూపు చూస్తూ సహాయ సహకారం చేయడానికి వెనుక ముందు ఆలోచిస్తున్నారని అన్నారు. తాము ఏర్పాటు చేసుకున్న సంఘం నెల నెల సమావేశం నిర్వహించి బలోపేతం అవుతామన్నారు. తమను తాముగా ఆదుకోవడానికి పలు చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధ్యక్షుడిగా రాజశ్రీ,ప్రధాన కార్యదర్శిగా లింగం, సహాయ కార్యదర్శిగా విజయ్, శాధికారిగా బోయిడి మంజులను ఎన్నుకున్నట్లు శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. ఈ సమావేశంలో సఫీయా బేగం,అరుణాజ్యోతి,అంబర్‌లాల్,ప్రశాంత్,పోతన్న, అమనాథ్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కొరత రాకుండా చర్యలు తీసుకోవాలి

● పంచాయతీ రాజ్ డిప్యూటీ కమిషనర్ జాన్ వెస్లీ



అధికారులతో సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ కమిషనర్

డిచ్‌పల్లి, మే 2: వేసవి ఎండల దృష్ట్యా గ్రామాల్లో ఎక్కడ కూడా తాగు నీటి సరఫరాకు ఇబ్బంది రాకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ డిప్యూటీ కమిషనర్ జాన్ వెస్లీ అధికారులకు సూచించారు. గురువారం ఆయన డిచ్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో నిజామాబాద్ డివిజన్‌లోని ధర్పల్లి, ఇందల్వాయి, డిచ్‌పల్లి మండలాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులు, పారిశుధ్యం పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ఇంటి పన్నుల విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతాల్లో కూలీలకు టెంట్లు, మరియు తాగడానికి మంచినీటిని అందుబాటులో ఉంచాలని, ఓఆర్ఎస్, మెడికల్ కిట్స్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈసమీక్ష సమావేశంలో డీపీవో తరుణ్ కుమార్ చక్రవర్తి, డీఆర్‌డీవో పీడీ సాయాగౌడ్, డీఎల్‌పీవో శ్రీనివాస్, డిచ్‌పల్లి ఎంపీడీవో రవీందర్, ఇందల్వాయి, ధర్పల్లి, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, జిల్లా ఈ పంచాయతీ డీపీఎం నరహరి, పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల ప్రవేశాల మెరిట్ లిస్ట్ విడుదల

డిచ్‌పల్లి, మే 2: ఆదర్శ పాఠశాల 6వ తరగతి ప్రవేశ పరీక్ష మెరిట్ లిస్ట్ ఫలితాలు గురువారం విడుదల అయ్యాయని డిచ్‌పల్లి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ గణేశ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈప్రవేశ పరీక్ష ఏప్రిల్ 7న జరిగిందని తెలిపారు. మెరిట్ లిస్ట్ మాత్రమే విడుదల అయిందని, రిజర్వేషన్, మరియు లోకల్ విద్యార్థుల సంఖ్యను బట్టి చివరి సెలక్షన్ లిస్ట్‌ను త్వరలోనే అందుబాటులో ఉంచుతాయని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

రెంజల్ ఎంపీడీవోగా శ్రీనివాస్

రెంజల్,మే2: రెంజల్ మండల ప్రజా పరిషత్ డెవలప్‌మెంట్ అధికారిగా గురువారం హెచ్.శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు ఎంపీడీవోగా పని చేసిన శంకర్ ఎడపల్లికి వెళ్లగా సూపరిండెంట్‌గా విధులు నిర్వహించిన శ్రీనివాస్‌కు ఎంపీడీవోగా బాధ్యతలు అప్పగించడంతో గురువారం ఆయన బాధ్యతలను స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో శ్రీనివాస్‌కు కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు శాలువ, పూలమాలతో ఘనంగా సన్మానించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

ఇందల్వాయి, మే 2: ఇందల్వా యి మండలంలోని దేవితండా వద్ద 44వ జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నిజామాబాద్ నగరానికి చెందిన ఇద్దరికి తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్ నగరానికి చెందిన మాధురి, అశోక్ కారులో హైదరాబాద్ నుండి నిజామాబాద్ వస్తుండగా దేవితండా వద్ద వారు ప్రయాణిస్తున్న కారు కల్వర్టును ఢీకొట్టి పల్టీలు కొట్టడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో మా ధురి, అశోక్‌లకు తీవ్రగాయాలు అయ్యాయని స్థానికులు తెలిపారు. ఇందు లో మాధురి పరిస్థితి విషమంగా ఉందని వారిని టోల్‌ప్లాజా అంబు లెన్స్‌లో జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ప్రమాదంపై పోలీసులను వివరణ కోరగా తమకు సమాచారం అందలేదని తెలిపారు.



ఉపాధి కూలీలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఓటు హక్కు వినియోగించుకునేలా కృషి చేద్దాం

సదాశివనగర్, మే 2: గ్రామంలో వంద శాతం ఓటు హక్కు వినియోగించుకునేలా కృషి చేద్దామని ఇన్‌స్పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్(ఐఎస్‌ఆర్‌డీ) ప్రతినిధి అమృత రాజేందర్‌రావు తెలిపారు. గురువారం మండలంలోని తుక్కోజీవాడి, పద్మాజీవాడి గ్రామ ఉపాధి హామీ కూలీలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వజ్రాయుధం లాంటిదని ప్రతి ఒక్కరూ తమ విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శివాజీరావు, హరీష్, క్షేత్రసహాయకులు శాలు, నవీన్, వెంకటేష్, గంగాధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



బోరు బావి నుంచి నీటిని సేకరిస్తున్న అధికారులు

నీటి నాణ్యత పరిశీలన

కామారెడ్డి టౌన్, మే 2: కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని పాత రాజంపేట, నర్సన్నపల్లి, మద్దికుంట, ఇసన్నపల్లి, అడ్లూర్, గర్గుల్ తదితర ప్రాంతాల్లో నీటి నాణ్యతను పరిశీలించినట్లు జిల్లా భూగర్భ జల శాఖాధికారి సతీష్ తెలిపారు. నీటి నమూనాలు సేకరించి వాటిని నాణ్యతలను, సంచార నీటి నాణ్యతలను ప్రయోగశాలలో పరీక్షించామని తెలిపారు. ఈ కార్యక్రమంను నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్ కింద నిర్వహించామని తెలిపారు.

వడ దెబ్బతో మహిళ మృతి



నీరడి ఎల్లవ్వ (ఫైల్)

రాజంపేట, మే 2: మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన నీరడి ఎల్లవ్వ(50) వడ దెబ్బతో బుధవారం రాత్రి మృతి చెందినట్లు గ్రామస్థులు, కుటుంబీకులు తెలిపారు. రోజులాగే ఎల్లవ్వ మేకలు మేపడనికి వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చింది. ఒక్కసారిగా కుప్పకూలడంతో కుటుంబీకులు గమనించి కామారెడ్డిలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించేందుకు ప్రయత్నించగా మార్గమధ్యలోనే మృతి చెందినట్లు తెలిపారు.



జేపీఎన్ చౌరస్తాలో స్థలాన్ని పరిశీలిస్తున్న నాయకులు

కేసీఆర్ రోడ్‌షోకు స్థల పరిశీలన

కామారెడ్డి టౌన్, మే 2: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఈనెల 7న జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ తరఫున ప్రచారంలో పాల్గొనేందుకు మాజీ సీఎం కేసీఆర్ కామారెడ్డికి రానున్నారు. కామారెడ్డిలో సాయంత్రం 5 గంటల తర్వాత భారీ రోడ్‌షో నిర్వహించేందుకు ప్రణాళికలు రచించగా అందుకు తగిన స్థలాన్ని గురువారం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గంప గోవర్ధన్, సురేందర్, జిల్లా అధ్యక్షుడు ముజిబొద్దీన్‌లు పరిశీలించారు. జేపీఎన్ చౌరస్తాలోని రాజా ఆయిల్‌మిల్ ప్రాంతంలో ఏర్పాట్లకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పిట్ల వేణు, నాయకులు ప్రేమ్‌కుమార్, నర్సింగ్‌రావు, ప్రభాకర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, ప్రసాద్, భాను తదితరులు పాల్గొన్నారు.

8 కాటన్ల సిగరెట్లు దొంగతనం

కామారెడ్డి టౌన్, మే 2: కామారెడ్డి పట్టణంలోని గంజి మార్కెట్‌లో ఉన్న శ్రీరాఘవేంద్ర ట్రేడర్స్ సిగరెట్ల కంపెనీలో 8 కాటన్ల సిగరెట్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. తెల్లవారు జామున రెండు గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు కంపెనీలోకి చొరబడి దొంగతనం చేశారని తెలిపారు. వీటి విలువ సుమారు రూ.10లక్షల వరకు ఉంటుందని తెలిపారు. యజమాని శశిధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

నిద్రావస్థలో నిఘా నేత్రాలు!

- చాలాగ్రామాల్లో పనిచేయని సీసీ కెమెరాలు
- పట్టించుకోని పోలీసులు, గ్రామపంచాయతీ అధికారులు
- ఇటీవల మండంలో పెరిగిన దొంగతనాల సంఖ్య
- కెమెరాలను పునరుద్ధరించాలని ప్రజల వేడుకోలు


భిక్కనూరు, మే 2: ఎప్పుడు ఏమి జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. కానీ ప్రతిక్షణాన్ని వీడియోల్లో రికార్డు చేసేలా ఏర్పాట్లు చేస్తే దేనినైనా విశ్లేషించడం సులభతరమవుతుంది. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు చోటు చేసుకున్న సమయాల్లో పోలీసుల విచారణకు ఈ వీడియో రికార్డులు ఎంతగానో ఉపయోగపడుతుంటాయి. దీంతో 'ఒక్క సీసీ కెమెరా 100మంది పోలీసులతో సమానం' అన్న సూక్తితో జిల్లాలో నేరాలు, చోరీల నియంత్రణకు గత కొన్నిసంవత్సరాల క్రితం పోలీసులు జిల్లాలోని దాదాపుగా అన్ని మండలాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ప్రధానంగా జిల్లాలో అప్పటి ప్రజాప్రతినిధులు, దాతలు పోలీసుల సూచనలతో ముందుకు రావడంతో ఈ సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో సులభతరమైంది. కానీ కరోనా సమయంలో వాటి నిర్వహణను పట్టించుకోకపోవడంతో చాలాగ్రామాల్లో మూలనపడ్డాయి. దీంతో సీసీ కెమెరాలకు ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు, దాతలు చేసిన సహాయ, సహకారాలు బూడిదలో పోసిన పన్నీరైంది. సీసీ కెమెరాలు పనిచేసిన సమయంలో దాదాపు దొంగతనాలు చాలా వరకు తగ్గుముఖం పట్టాయి. గ్రామాల్లో నిరుపయోగంగా మారిన సీసీ కెమెరాల పునరుద్ధరణకు పోలీసులు గానీ, గ్రామపంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో ఇటీవల ఇళ్లల్లో చోరీలు, బైక్ దొంగతనాలు ఎక్కువయ్యాయి. ముఖ్యంగా ఇళ్లకు తాళం వేసి వెళ్లాలన్న, ద్విచక్ర వాహనాలను ఇంటి ఎదుట పార్క్ చేద్దామన్నా ప్రజలు జంకుతున్న పరిస్థితి నెలకొంది.

పనిచేయని సీసీ కెమెరాలు..

సీసీ కెమెరాలు చాలా గ్రామాల్లో ఇతరితర కారణాలతో పని చేయడం లేదు. ముఖ్యంగా గ్రామాల్లో కోతులు ఈ సీసీ కెమెరాల కెబుల్ వైర్లను తెంపడం, సీసీ కెమెరాలను ధ్వంసం చేయడం ప్రధాన సమస్యగా మారింది. దీంతో పాటుగా సీసీ కెమెరాలకు సంబంధించిన సెట్‌ను ఎక్కువగా గ్రామపంచాయతీ కార్యాలయాలు, వీడీసీ భవనాల్లో ఏర్పాటు చేయడంతో విద్యుత్ బిల్లులు భారం, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన అనంతరం తిరిగి వాటి నిర్వహణను పోలీసులు, ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామపంచాయతీల సిబ్బంది పట్టించుకోక పోవడం, వర్షాలు, ఈదురు గాలుల కారణంగా చెట్లు పడి, పిడుగులు పడి సీసీ కెమెరాలు పనిచేయకుండా మూలన పడుతున్నాయి. ముఖ్యంగా ఏదైనా రోడ్డుప్రమాదం కానీ దొంగతనం కానీ ఇతరత్రా నేరాలు జరిగినప్పుడు దాబాలు, పెట్రోల్ బంక్‌లు, వైన్స్‌లు, గ్రామాల్లో ఇళ్లలో, వ్యాపార సముదాయాల్లో ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలను సంప్రదించాల్సిన పరిస్థితి నెలకొంటుంది.

పట్టించుకోని అధికారులు

అప్పటి ప్రజాప్రతినిధులు, దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల నిర్వహణను ప్రస్తుతం పట్టించుకునే నాథుడే లేడు. కొన్నిగ్రామాల్లో కెమెరాల కేబుల్, మరికొన్ని చోట్ల సీసీ కెమెరాలు ధ్వంసం కావడం, మరికొన్ని చోట్ల విద్యుత్ కనెక్షన్ లేకపోవడంతో నిరుపయోగంగా మారాయి. లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన ఈ సీసీ కెమెరాలు ప్రస్తుతం గ్రామాల్లో నిరుపయోగంగా ఉండగా వాటి నిర్వహణను అధికారులు గాలికొదిలేశారు. ఏదైనా రోడ్డు ప్రమాదం, దొంగతనాలు జరిగినప్పుడే మాత్రమే ఈ సీసీ కెమెరాల గురించి మాట్లాడి చేతులు దులుపుకుంటున్నారు.



సిద్ధరామేశ్వరనగర్‌లో పనిచేయని సీసీ కెమెరా

ఇటీవల పెరిగిన దొంగతనాలు

గ్రామాల్లో సీసీ కెమెరాలు మూలకు పడటంతో ఇటీవలి కాలంలో దొంగతనాలు పెరిగిపోయాయి. జిల్లావ్యాప్తంగా తాళం వేసి ఉన్న ఉన్న ఇళ్లను, జాతీరహదారిపై ఉన్న దుకాణాలను, రోడ్డుపై నిలిపి ఉన్న లారీలను అందినకాడికి దోచుకుంటున్న సంఘటనలు ఎక్కువయ్యాయి. ముఖ్యంగా ద్విచక్రవాహనాల దొంగలు రెచ్చిపోతున్నారు. ఆరుబయట కానీ, రోడ్డుపై పార్క్ చేసిన ద్విచక్రవాహనాలను ఎత్తుకెళ్తు వాహనాదారులకు, పోలీసులకు చుక్కలు చూపిస్తున్నారు. లాంటి సంఘటనలు రోజురోజుకూ పెరుగుతూనే ఉన్నాయి.

పునరుద్ధరించాలని ప్రజల వేడుకోలు

గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న సీసీ కెమెరాలను తిరిగి పునరుద్ధరించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. సీసీ కెమెరాల నిర్వహణ సరిగ్గా లేకపోవడంతో గ్రామాల్లో సీసీ కెమెరాలు పనిచేయడం లేవని, వాటిని పోలీసు, గ్రామపంచాయతీ అధికారులు ప్రత్యేక చొరవచూపి బాగు చేయించాలని వేడుకుంటున్నారు.

త్వరలో సీసీ కెమెరాలను పునరుద్ధరిస్తున్నాం..

: సాయికుమార్, ఎస్సై భిక్కనూరు

భిక్కనూరు మండలంలోని ప్రతిగ్రామంలో ఇతరత్రా కారణాలతో పనిచేయని సీసీ కెమెరాలను త్వరలో పునరుద్ధరిస్తాం. అలాగే 44వ జాతీయ రహదారిపై యూటర్న్‌ల వద్ద, ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్న చోట, దాబాల వద్ద కొత్తగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. సీసీ కెమెరాల నిర్వహణకు ఒక వ్యక్తిని ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నాం. సీసీ కెమెరాలు ఎక్కడైనా సనిచేయని యెడల తమ దృష్టికి తీసుకురావాలి.

బీసీ పాయింట్ నిర్వాహకుడిపై ఫిర్యాదు



యూనియన్ బ్యాంకు మేనేజర్‌కు ఫిర్యాదు చేస్తున్న ఖాతాదారులు

బీర్కూర్, మే 2: బీర్కూర్ మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్‌కు సంబంధించిన బీసీ (బిజినెస్ కరస్పాండెంట్) పాయింట్ నిర్వాహకుడు శివరాజ్ తన ఇష్టారీతిన వ్యవహరిస్తున్నాడని బ్యాంకు ఖాతాదారులు ఆరోపించారు. గురువారం యూనియన్ బ్యాంకు మేనేజర్ అఖిల్‌కు ఖాతాదారులు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. శివరాజ్‌పై లోతైన విచారణ చేపట్టిన అతడిపై చర్యలు తీసుకోవాలని ఖాతాదారులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఖాతాదారులు మాట్లాడుతూ బీసీ పాయింట్ నిర్వాహకుడు శివరాజ్ తన స్థానంలో మరో వ్యక్తిని నియమించుకుని బ్యాంకు వ్యవహారాల్లో తలదూర్చుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్యాంకుకు వచ్చే ఖాతాదారులతో దురుసుగా ప్రవర్తిస్తున్నాడని మండిపడ్డారు. పంట రుణాలు కట్టడానికి వచ్చిన వారి దగ్గర కమీషన్ తీసుకుంటూ పనులు చేస్తున్నాడని ఆరోపించారు. కమీషన్ ఇవ్వని వారి ఫైళ్లను కదలనివ్వకుండా బ్యాంకులో అధికారం చేలాయిస్తున్నాడని ఖాతాదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శివరాజ్ బ్యాంకులో ఒక అధికారితో కుమ్మక్కై ప్రతీ పనికి డబ్బులు ఇస్తూ తన పనులు చక్కబెట్టుకుంటున్నాడని ఆరోపించారు. బ్యాంకు మేనేజర్ అఖిల్ వెంటనే స్పందించి శివరాజ్, బ్యాంకు ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని మేనేజర్ ఖాతాదారులకు హామీనిచ్చారు. ఫిర్యాదు చేసిన వారిలో వడ్ల బస్వరాజ్, యోగి, సాయిబాబా, పంకి రమేష్, మెహరాజ్, బ్యాంకు ఖాతాదారులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

'పది' పరీక్షల్లో ప్రభుత్వ హైస్కూళ్లలో తగ్గిన ఉత్తీర్ణత

- బొల్లారం హైస్కూల్‌లో 65 శాతం
- గోపాల్‌పేట్ హైస్కూల్‌లో 84 శాతం ఉత్తీర్ణత

నాగిరెడ్డిపేట, మే 2: ప్రభుత్వ పాఠశాలలు ఒక పక్క ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా పోటీ పడుతూ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తుండగా, మరో పక్క కొన్ని ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం బాగా తగ్గింది. నాగిరెడ్డిపేట మండలంలో 5 జిల్లా పరిషత్ హైస్కూల్‌లు ఉండగా, వీటితో పాటు కేజీబీవీ, మోడల్ స్కూల్, ఎస్‌టీ గురుకుల పాఠశాలలున్నాయి. ఈసారి మండలంలో 446 మంది విద్యార్థులు పదవ తరతగతి పరీక్షలు రాయగా, అందులో 404 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 42 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. మండలంలోని బొల్లారం జిల్లా పరిషత్ హైస్కూల్, మండల కేంద్రంలోని గోపాల్ పేట్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఈ సారి పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం బాగా తగ్గిపోయింది. బొల్లారం హైస్కూల్‌లో 41 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా, అందులో 27 మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. 14 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. 65 శాతం మాత్రమే ఫలితాలు సాధించి మండలంలో ఈ హైస్కూల్ అన్ని హైస్కూల్‌లో కంటే వెనుకబడింది. మండల కేంద్రంలోని గోపాల్‌పేట్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఈసారి 124 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా అందులో 105 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 19 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. ఈ హైస్కూల్‌లో 84 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించి వెనుకబడింది. మండలం మొత్తంలో ఈసారి 42 మంది విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ కాగా బొల్లారం, గోపాల్‌పేట్ రెండు హైస్కూల్‌లోనే 33 మంది విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ అయ్యారు. దీంతో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. బోధన లోపమో మరే కారణమో గాని చాలా మంది విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ అవ్వడంతో రెండు హైస్కూల్‌లలో ఉత్తీర్ణత శాతం తగ్గిపోవడం పట్ల జిల్లా ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకుని వచ్చే విద్యా సంవత్సరంలోనైనా ఈ పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలాకృషి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు, పలువురు కోరుతున్నారు.



గోపాల్‌పేట్ జిల్లా పరిషత్ హైస్కూల్ ఇదే..

అత్తా మామల వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్య

నిజాంసాగర్, మే 2: అత్తా, మామల వేధింపులు భరించలేక 22 ఏళ్ల వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. నిజాంసాగర్ మండలం ఆరేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఆరేడు గ్రామంలో గురువారం ఉదయం ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో గడ్డం స్వప్న(22) అనే వివాహిత దూలానికి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన గడ్డం రాజుకు సంగారెడ్డి జిల్లా నారాయణ ఖేడ్ మండలం ఆకుల లింగాపూర్ గ్రామానికి చెందిన స్వప్నతో నాలుగేళ్ల క్రితం వివాహం చేశారు. స్వప్న-రాజు కొద్ది రోజుల పాటు హైదరాబాద్‌లో జీవనం గడిపి స్వగ్రామానికి తిరిగి వచ్చారు. భర్త రాజు హైదరాబాద్‌లో ప్రైవేట్ పనులు చేస్తూ 15 రోజులకు ఒకమారు ఇంటికి వచ్చి పోతుండేవాడు. అత్తా, మామలు తరుచుగా వేధిస్తుండటంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు రూరల్ సీఐ సత్యనారాయణ తెలిపారు. స్వప్న తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. అత్తా మామలపై కేసు నమోదు చేశామన్నారు. సంఘటన స్థలాన్ని రూరల్ సీఐ, ఎస్సై సుధాకర్‌లు పరిశీలించి పంచనామా నిర్వహించారు. లింగాపూర్ గ్రామానికి చెందిన వారు కోపోద్రిక్తులై అత్తా మామలపై చేయి చేసుకున్నారు. పోలీసులు వారికి స్టేషన్‌కు తరలించారు. స్వప్న మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

చెట్టును ఢీకొన్న కారు : ఒకరి మృతి

మాచారెడ్డి, మే 2: మండలంలోని చుక్కాపూర్ వద్ద రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఇద్దరు గాయాలపాలైనట్లు ఎస్‌ఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. సిరిసిల్ల నుంచి కామారెడ్డి వైపునకు ఆలకుంట యాద నర్సయ్య(55), ఆలకుంట లలిత, శివరాత్రి దిలీప్‌లు కారులో వెళ్తుండగా మార్గమధ్యలో చుక్కాపూర్ వద్ద మర్రి చెట్టుకు ఢీకొనగా యాద నర్సయ్య అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. కారులో ఉన్న లలిత, దిలీప్‌లకు గాయాలు కాగా కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కూమారుడు వాసు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.



సబ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉండాలి

- విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ రమేష్‌బాబు

భిక్కనూరు, మే 2: విద్యుత్ సిబ్బంది స్థానికంగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ రమేష్‌బాబు అన్నారు. గురువారం భిక్కనూరు మండలంలోని భిక్కనూరు, బస్వాపూర్, జంగంపల్లి సబ్‌స్టేషన్‌లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో వ్యవసాయానికి విద్యుత్ సరఫరా అయ్యే ఫీడర్లపై ఏమైనా సమస్యలు ఉన్నాయా అని సిబ్బంది అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకుని ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, నిత్యం విద్యుత్ లైన్లను తనిఖీ చేస్తూ విద్యుత్‌కు అంతరాయం లేకుండా, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ మేరకు బస్వాపూర్‌లో విద్యుత్ అంతరాయాలు లేకుండా కృషి చేస్తున్న సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కిరణ్, ఏఈ రామలక్ష్మీ, సబ్ ఇంజనీర్ శివతేజ, తదితరులు పాల్గొన్నారు.



గాయాలపాలైన కానిస్టేబుల్, హోంగార్డు

బ్లూకోర్టు బైక్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

గాంధారి,మే 2: గాంధారి పోలీసుస్టేషన్ విధులు నిర్వహించే ఇద్దరు కానిస్టేబుళ్ల యాదగిరి, హోంగార్డ్ మోతిలాల్‌ను ఆర్టీసీ బస్సు ఢీ కొనడంతో గాయాలపాలయ్యారు. మేడిపల్లి గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా తిమ్మాపూర్ గ్రామ సమీపంలో కానిస్టేబుల్ నడిపిస్తున్న బ్లూకోర్టు బైక్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. బైక్‌పై ఉన్న యాదగిరి కుడి భుజానికి, వెనకాల కూర్చున్న మోతిలాల్‌కు కుడి భుజానికి, తలకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం యాదగిరిని హైదరాబాద్‌కు, మోతీలాల్‌ను నిజామాబాద్ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్‌ఐ ఆంజనేయులు తెలిపారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

భిక్కనూరు, మే 2: మండలంలోని జంగంపల్లి గ్రామశివారులో గల ఆర్టీఏ చెక్‌పోస్టు వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఒకరు అక్కడిక్కడే మృతిచెందినట్లు ఎస్సై సాయికుమార్ గురువారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి పట్టణానికి చెందిన అర్కల వెంకట్ ఆర్టీఏ చెక్‌పోస్ట్ వద్ద గుర్తుతెలియని లారీ వెనకాల నుంచి ఢీకొనడంతో తీవ్రగాయాలతో అక్కడిక్కడే మృతిచెందాడు. ఈ ప్రమాదంలో వెంకట్ శరీరం ముక్కలుముక్కలుగా విడిపోయి ఈ ప్రాంతమంతా భయానకంగా మారింది. ఈ ప్రమాదంలో రోడ్డుపై వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని ముక్కలుముక్కలుగా ఉన్న మృతదేహాన్ని కష్టంగా తీసి కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం రోడ్డుపై నిలిచిపోయిన వాహనాలను పునరుద్ధరించారు. కాగా ప్రమాదానికి కారణమైన లారీని పట్టుకునేందుకు రెండు బృందాలు గాలిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు. కాగా, మృతిచెందిన వెంకట్ ఆర్టీఏ చెక్‌పోస్టులో పనిచేస్తున్నట్లు సమాచారం.

ప్రమాదాలకు అడ్డాగా ఆర్టీఏ చెక్‌పోస్టు

ఆర్టీఏ చెక్‌పోస్టు ప్రమాదాలకు అడ్డాగా మారుతోంది. ఇటీవలి కాలంలో ఆర్టీఏ చెక్‌పోస్టు వద్ద చాలా ప్రమాదాలు జరగగా పలువురు మృత్యువాత పడగా పలువురు గాయపడ్డ సంఘటనలు ఉన్నాయి. ఆర్టీఏ చెక్‌పోస్టు వద్ద వాహనాలను ఆపేందుకు ఆర్టీఏ అధికారులు కొందరిని ప్రైవేటు వ్యక్తులను నియమించుకుంటున్నారు. వీరు వాహనాలను ఆపేందుకు ఎక్కువగా 44వ జాతీయ రహదారిపైకి రావడం, వాహనాలను రోడ్లపైనే నిలపడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

నేడు బీబీ పాటిల్ పర్యటన

బాన్సువాడ టౌన్, మే 2: జహీరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ శుక్రవారం బాన్సువాడ నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి వరకు నియోజకవర్గంలోని మండల కేంద్రాలు, గ్రామాల్లో పర్యటించనున్నట్లు వారు తెలిపారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డితో పాటు బీజేపీ ముఖ్య నాయకులు పాల్గొననున్నట్లు వారు తెలిపారు.

బీఆర్‌ఎస్‌లోకి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పోచారం

బాన్సువాడటౌన్, మే 2: బాన్సువాడ మార్కెట్ కమిటీ మాజీ చెర్మన్ నార్ల రవీందర్ గుప్త గురువారం మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. మాజీ డీసీసీబీ చైర్మన్, బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పోచారం భాస్కర్‌రెడ్డి ఆయనకు, అనుచరులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చెర్మన్ జంగం గంగాధర్, జిల్లా రైతు బంధు అధ్యక్షుడు దుద్దాల అంజిరెడ్డి, సొసైటీ చెర్మన్ ఎర్వల కృష్ణారెడ్డి , బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, రూరల్ మండలాధ్యక్షుడు మోహన్ నాయక్, గురవినయ్, ఏజాస్, నార్ల ఉదయ్, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.



సినిమా గైడ్ కామారెడ్డి

కామారెడ్డి

దర్శన్	- మనజుమిల్ బాయ్స్
శాంతి	- టిల్లు స్క్వేర్
ప్రియా 70	- ది ఫ్యామిలీ స్టార్
ప్రియా 35	- గీతాంజలి మళ్లీ వచ్చింది

బాన్సువాడ

మహేశ్వరి	- ఆ ఒక్కటి అడక్కు
వెంకటేశ్వర	- రత్నం



చికెన్ ధరలు

రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	100	160	180
వెన్‌కాబ్(కిలో)	:	100	180	210

